నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023

JOGULAMBA GADWALA

పేజీలు : 12
PAGES


# ఆగం కావొద్దు

- ఆలోచించి ఓటు వేయాలి

- స్కాంల పార్టీకి స్కీంలపై మాట్లాడే అర్హత ఉందా?
- ఇంటిదొంగలకు నీళ్లివ్వండి కానీ.. మాట వినొద్దు
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- ధరూర్ మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

12



ర్యాలంపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ఇంటింటా దీపాలు.. లోగిళ్లలో ప్రమిదల వెలుగులు.. వీధుల్లో పటాకుల మోతలు.. ఇదే కదా దీపావళి.. ఇలా చిన్న, పెద్ద, పేద, ధనిక తేడా లేకుండా జరుపుకొనే వెలుగు జిలుగుల వేడుక. హిందువుల పవిత్ర పండుగల్లో ఒకటైన ఈ పర్వదినాన్ని ఆదివారం ప్రజలు సంబురంగా నిర్వహించుకోనున్నారు. ప్రతి ఏడాది అశ్వయుజ అమావాస్య రోజున నరక చతుర్ధశిని నిర్వహిస్తారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా నిర్వహించే పండుగ కోసం ఉమ్మడి జిల్లా సిద్ధమైంది. ధన త్రయోదశి, లక్ష్మీపూజకు ఎంతో ప్రత్యేకం. బహురూపాల్లో దీపాంతలు లభ్యమవుతున్నాయి. క్రాకర్స్ విక్రయాలు జోరందుకున్నాయి. దీంతో మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో సందడిగా మారాయి. అయితే పటాకులు కాల్చే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలని అగ్నిమాపక అధికారులు సూచించారు.

- నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ)/ వనపర్తి టౌన్, నవంబర్ 11

వివరాలు 6లో..

# దివ్వెల దీపావళి



కొత్తకోటలో పటాకులు కొనుగోలు చేస్తున్న యువకులు

- నేడు ఇంటింటా వెలుగుల పండుగ
- చెడుపై మంచి విజయానికి సంకేతం

6 & 7

ఎమ్మెల్సీ చల్లా, శ్రీనివాసులును గజమాలతో సన్మానిస్తున్న అభిమానులు



- రైతుల సాగునీటి కష్టాలు తీర్చుతాం..
- అండగా ఉంటాం.. ఆదరించండి
- వసూళ్ల రాజాలను వదిలిపెట్టం
- బీఆర్‌ఎస్ గెలుపునకు కలిసికట్టుగా కృషిచేద్దాం: ఎమ్మెల్సీ చల్లా
- శాంతినగర్, అయిజలో ముఖ్యకార్యకర్తలతో సమావేశం

వివరాలు 12లో..

# రిజర్వాయర్లను పూర్తి చేస్తాం

- హ్యాట్రిక్ కోసం హ్యాపీగా బీఆర్‌ఎస్ అభ్యర్థులు
- పాలమూరు, దేవరకద్ర, జడ్చర్ల, కందనూలు, పేట, మక్తల్, అచ్చంపేటలో గెలుపు దిశగా..
- 2014, 2018 ఎన్నికల్లోనూ విజయఢంకా
- ఈసారి విజయం కోసం వ్యూహరచన
- విపక్షాలకు పరీక్షగా మారిన ఏడు సెగ్మెంట్లు
- కారు స్పీడుకు చేతులెత్తేసిన కాంగ్రెస్, కమలం





కారు టాప్‌గేర్‌లో దూసుకెళ్తున్నది. స్పీడును అందుకోలేక ప్రతిపక్షాలు డీలా పడ్డాయి. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ దూకుడు కొనసాగుతున్నది. మరోసారి అన్ని స్థానాల్లో గెలిచి క్లీన్‌స్వీప్ చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నది. ఏడు సెగ్మెంట్లలోని అభ్యర్థులు ముచ్చటగా మూడోసారి విజయం దిశగా దూసుకెళ్తున్నారు. 2014, 2018లో వరుసగా విజయం సాధించిన పాలమూరు, దేవరకద్ర, జడ్చర్ల, కందనూలు,నారాయణపేట, మక్తల్, అచ్చంపేటలో ఈసారి గెలుపు నల్లేరుమీద నడకే అన్న సమీకరణలు రాజకీయ విశ్లేషకుల నుంచి వినిపిస్తున్నది. అయితే ఇక్కడి రేస్‌గుర్రాల హ్యాట్రిక్‌ను ఎలాగైనా ఆపాలని ప్రతిపక్షాలు ఎత్తులు వేస్తున్నా.. గులాబీ పార్టీ వ్యూహరచనతో ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నది. దీంతో కాంగ్రెస్, బీజేపీకి పరీక్షగా మారాయి. ఇప్పటికే కాంగ్రెస్ బరిలో ఉన్న ఈ స్థానాల్లో అసమ్మతి భగ్గుమంటున్నది. టికెట్లు రాకపోవడంతో తీవ్ర అసహనంతో పలువురు బీఆర్‌ఎస్ గూటికి చేరారు. ప్రచారంలో కారు దూసుకెళ్తుండడంతో వార్‌వన్‌సైడే అన్నట్లు సమీకరణలు మారాయి.

- మహబూబ్‌నగర్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# ఔర్ ఏక్ ధక్కా.. హ్యాట్రిక్ పక్కా

ఉమ్మడి జిల్లాలో కారు టాప్‌గేరు

12

# ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

- సబ్బండ వర్గాల అభివృద్ధే బీఆర్‌ఎస్ ధ్యేయం
- అలంపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు
- అయిజ మండలంలో విస్తృత ప్రచారం
- ఘన స్వాగతం పలికిన బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు



ఉత్తనూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న విజయుడు


